TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 284 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.10.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ట్రాఫిక్ ఫ్రీ హైదరాబాదే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఆధునీకరణ, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా రోడ్లు, రవాణా వ్యవస్థ, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యంగా హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని.. దీనికి దీర్ఘకాలిక పరిష్కారాలు అమలు చేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు. ఇప్పటికే సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే శాశ్వత పరిష్కారం కాదని.. నగర రవాణా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ ట్రాన్స్‌పోర్ట్ మోడల్ అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సీఎం వెల్లడించారు.

ఈ విధానం ద్వారా భూమి అడుగుభాగంలో అండర్‌పాస్‌లు, నేలపై సర్ఫేస్ రోడ్లు, పైభాగంలో ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఒత్తిడిని విభజించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీని ద్వారా నగరంలో వాహనాల రాకపోకలు మరింత వేగవంతమవడంతో పాటు ట్రాఫిక్ జామ్‌లకు చెక్ పెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బ్లూకాలర్ జాబ్స్‌కే డిమాండ్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ప్రపంచవ్యాప్తంగా బ్లూ కలర్ జాబ్స్‌కు డిమాండ్ పెరుగుతున్నదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు.గతంలో వైట్ కాలర్ ఉద్యోగాల కోసం పోటీ ఉండేదనీ, ఇప్పుడు విదేశీ ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయన్నారు. దానికోసమే రాష్ట్రంలో ఉన్న ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు (ఏటీసీ)గా అభివృద్ధి చేశామన్నారు. శుక్రవారం నాంపల్లిలోని హజ్ హౌస్ నుంచి బయల్దేరుతున్న హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందారనీ, అలాంటి ఘటనలు హృదయాలను కలచివేస్తాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ ప్రమాదంలో మరణించిన ఒక్కో మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకున్నదని చెప్పారు. సంక్షేమంలో మైనారిటీల వాటాను వారికి అందిస్తున్నామని తెలిపారు ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో మైనార్టీల వాటాలు వారికే వందశాతం అందచేస్తున్నామన్నారు. విదేశీ విద్య విషయంలోనూ మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామన్నారు. హైదరాబాద్ లో చాలామంది మైనారిటీలు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారనీ, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న అన్ని ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి ఎలక్ట్రికల్ వెహికల్ ఆటోగా మార్చాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల ఆటో డ్రైవర్లకు డబ్బులు ఆదా అవుతాయని చెప్పారు. 'సర్' పేరుతో తెలంగాణలో ఓట్లు తొలగించాలని చూస్తున్నారనీ, ఇతర రాష్ట్రాల్లో జరిగినట్టు మన రాష్ట్రంలో జరగనివ్వద్దని అన్నారు.దీనికోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. ఇరాన్, ఇరాక్ యుద్ధంతో విమాన ఇంధన ఛార్జీలు పెరిగాయనీ, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం హజ్ యాత్రీకుల ప్రయాణంపై అదనపు ఆర్థిక భారాలు మోపిందని గుర్తుచేశారు. అయితే ఆ భారాలు వారిపై పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించిందన్నారు. తమకు హిందూ ముస్లిం భేదాభిప్రాయం లేదనీ, ప్రజా సంక్ష?మంలో అందర్నీ సమానంగానే చూస్తామన్నారు. తమ నినాదం 'హిందూ ముస్లిం భాయీ భాయీ ' అనేనని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనీ, దానికి ప్రజలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్, టీజీఎమ్ఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫహీముద్దీన్ ఖురేషి, హజ్ కమిటీ చైర్మె గులామ్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, టీజీఎమ్ఎఫ్‌సీ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిల్ హమద్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 120 సీట్ల బలంతో విజయ్.. రేపే ప్రమాణ స్వీకారం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తమిళ రాజకీయాల్లో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్, తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమమైంది. రేపు (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.

ఈరోజు చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య, విజయ్ చెన్నైలోని లోక్‌భవన్‌లో ఇన్‌చార్జ్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌తో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 120 మంది సభ్యుల మద్దతు తనకు ఉందని, ఇందుకు సంబంధించిన లేఖలను ఆయన గవర్నర్‌కు సమర్పించారు. విజయ్‌తో భేటీ కోసమే గవర్నర్ తన కేరళ పర్యటనను రద్దు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి విజయ్ గవర్నర్‌ను కలవడం ఇది నాలుగోసారి.

తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు (మ్యాజిక్ ఫిగర్) అవసరం. ప్రస్తుతం టీవీకే బలం 120కి చేరడంతో, విజయ్ ముఖ్యమంత్రి కావడం లాంఛనమే అయింది. ఇవాళ వీసీకేతో పాటు ఐయూఎంఎల్ కూడా టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించడం విశేషం.




విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు, అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. పలుచోట్ల బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## తుమ్మిడిహెట్టి కట్టి తీరుతాం

కాగజ్‌నగర్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ను కట్టి తీరుతామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మిత స్థలాన్ని శుక్రవారం గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, సిర్పూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్‌బాబు, గడ్డం వినోద్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 150 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మిస్తేనే గ్రావిటీ ద్వారా రోజుకు రెండు టీఎంసీల చొప్పున 22 వేల క్యూసెక్కుల నీటిని తరలించొచ్చని చెప్పారు. ఈ బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణలోని 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు తీసుకోవాలని సూచించారు. 2008లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 35వేల కోట్లు కేటాయించి, అందులో రూ. 13వేల కోట్లతో కాలువల నిర్మాణం చేపట్టిందని వివరించారు. మరో రూ. 20వేల కోట్లు వెచ్చిస్తే బరాజ్ నిర్మాణం పూర్తయ్యేదని, కానీ కేసీఆర్ సొంత లాభం కోసం దీన్ని ఇక్కడి నుంచి తరలించారని ఆరోపించారు.

కాసుల కోసమే కాళేశ్వరానికి ప్రాజెక్టు తరలింపు : మంత్రి వివేక్

కాసుల కోసమే కేసీఆర్ ఈ ప్రాజెక్టు ను కాళేశ్వరానికి తరలించి ఈ ప్రాంత రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి వివేక్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూరు, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గ రైతుల కోసం ఈ ప్రాజెక్టు కట్టి తీరుతామని చెప్పారు. దీనికి ముందు బరాజ్ నిర్మాణ స్థలాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పరిశీలించారు. బరాజ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం గురించి ఇరిగేషన్ సీఈ సత్యరాజచంద్ర, ఈఈ ప్రభాకర్, డీఈలు




వెంకటరమణ, తిరుపతి, భద్రయ్య ఆర్‌వి అసోసియేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధి ఎంవివి సారథి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పీ నికితాపంత్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నోరు మెదపని సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌బాబు

బరాజ్ ఎత్తు నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విషయంలో సిర్పూరు బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడాలని ఇద్దరు మంత్రులు కోరినా ఆయన నోరు మెదపలేదు.

150 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణం కోసం మహారాష్ట్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యతను తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకోవాలని, దీనిపై స్పందించాలని అక్కడే ఉన్న హరీష్‌బాబును పదే పదే కోరినా ఆయన మాట్లాడడానికి నిరాకరించారు.

## తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: హరీష్ రావు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు అంశంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్‌కు మరో పేరని ఆయన ఆరోపించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. తుమ్మిడిహెట్టి వద్ద రూ. 11 వేల కోట్ల పనులు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుండటం పూర్తిగా అవాస్తవమని హరీష్ రావు విమర్శించారు. మరోవైపు ప్రాజెక్టుపై ఒప్పందం కుదిరిందని మంత్రులు చెబుతుండగా.. సీఎం మాత్రం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒప్పందం కుదిరేలా చూడాలని లేఖ రాశారని చెప్పడం ప్రభుత్వ వైఖరిలోని గందరగోళాన్ని బయటపెడుతోందన్నారు. 150 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ఒప్పందం కుదరలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టుపై ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని, కాంగ్రెస్‌కు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదని హరీష్ రావు ఆరోపించారు.

రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని ఉపయోగించుకుంటోందని విమర్శించారు. గతంలో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా రూ. 2300 కోట్ల బిల్లులు ఎత్తేశారని, మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద మంత్రులు హడావిడి చేయడం తప్ప అసలు పనిలో పురోగతి కనిపించడం లేదని, 'పని తక్కువ.. ప్రచారం ఎక్కువ' అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. 30 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో 'రైతు వారోత్సవాలలో' భాగంగా సాత్నాల ప్రాజెక్ట్ కాలువల పూడికతీత పనులను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రైతు వారోత్సవాల ద్వారా సాగునీటి రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' రైతు వారోత్సవాల్లో భాగంగా నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాత్నాల మండల కేంద్రంలోని ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలోని మేడిగూడ– సి కెనాల్ వద్ద పూడికతీత పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 4 నుండి మే 9 వరకు నిర్వహిస్తున్న ఈ రైతు వారోత్సవాల ద్వారా సాగునీటి రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాత్నాల ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం 3.6 కిలోమీటర్ల పొడవున్న కుడి ప్రధాన కాలువలో, ప్రస్తుతం 1.5 కిలోమీటర్ల మేర పూడికతీత, కంప చెట్ల తొలగింపు పనులను చేపట్టాడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా సాగునీటి కాలువలు, చెరువుల్లో పూడికతీత పనులు, కంప చెట్ల తొలగింపును ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు నిర్వహించి, పంట పొలాలకు సక్రమంగా నీరు అందేలా గేట్ల నిర్వహణను పర్యవేక్షిస్తారన్నారనీ వివరించారు. ఉపాధి హామీ కింద సుమారు 3000 మ్యాన్ డేస్ లక్ష్యంతో ఈ పనులు జరుగుతున్నాయని, దీనివల్ల ఆయకట్టు చివరి వరకు సాగునీరు సక్రమంగా అందుతుందన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం పని ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూలీలు ఉదయం పనులకు వచ్చేలా మోటివేట్ చేయాలని, వారికి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ కోసం టెంట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం సాత్నాల ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించి, మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 69 లక్షల నిధులను మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, డీఈ శ్రీనివాసరావు, ఏఈ మహేష్, ఎంఆర్ఓ రామారావు, ఎంపిడిఓ వెంకట్ రాజు, ఏపీఓ వెంకట రమణ, సర్పంచ్ అంజనా బాయి, ఇతర అధికారులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ నుండి ఆదిలాబాద్ జిల్లాకు రూ. 4.29 కోట్ల నిధుల మంజూరు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. నీతి ఆయోగ్ 'విండో-II' ఇన్నోవేషన్ కేటగిరీ కింద జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులను ప్రతిపాదించగా, అందులో రెండు ముఖ్యమైన ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, వీటికి రూ. 4.29 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. అందులో మొదటి ప్రాజెక్టుగా నార్నూర్ బ్లాక్‌లోని 20 గ్రామాలకు చెందిన 370 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చే 'లక్క సాగు అభివృద్ధి' ప్రాజెక్టు. దీని కోసం రూ. 0.40 కోట్లు కేటాయించబడ్డాయినీ, ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజనులకు శాస్త్రీయ పద్ధతుల్లో లక్క సాగుపై శిక్షణ ఇచ్చి, వారి జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అడవిపై ఆధారపడి జీవించే కుటుంబాలకు ఇది అదనపు ఆదాయ వనరుగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండవ ప్రాజెక్టుగా రూ. 3.89 కోట్లతో 'వాడీ సాగు, 3-అంచెల సమీకృత వ్యవసాయం' చేపట్టనున్నట్లు తెలిపారు. నార్నూర్ ప్రాంతంలోని 286 మంది సన్నకారు రైతులకు ఉద్యానవన పంటలు, కూరగాయలు, టేకు సాగు ద్వారా స్థిరమైన ఆదాయం కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యమని, జిల్లా నుండి పంపిన 4 ప్రాజెక్టులలో ఈ రెండు కీలకమైనవి ఎంపిక కావడం జిల్లా అభివృద్ధికి దోహదపడతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగించి రైతుల ఉపాధిని మెరుగుపరుస్తామని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎర్దండి బట్టు రవి కుటుంబాన్ని పరామర్శించిన రఘు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 9 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామ మాజీ ఉ పసర్పంచ్ శేఖర్ వాళ్ళ అన్నయ్య బట్టు రవి అనారోగ్యకారణంగా ఈమధ్యే స్వర్గీయులైనందున వారికుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన డా. రఘు

# ప్లాస్టిక్ నిషేధాన్ని తప్పకుండా పాటించాలి : మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు




కోరుట్ల అమృత్ తెలంగాణ మే 09: కోరుట్ల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపాలిటీ ఉక్కుపాదం మోపింది. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాలతో శనివారం పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయల షాపులు, టిఫిన్ సెంటర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు భారీగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు మొత్తం రూ. 10,200 జరిమానాలు విధించారు. దాడుల సమయంలో పలువురు వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, ఇకపై ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే భారీ ఫైన్లు మాత్రమే కాకుండా దుకాణాలు సీజ్ చేయడానికీ వెనుకాడబోమని హెచ్చరించారు. వ్యాపారులు తప్పనిసరిగా బట్ట సంచులను వినియోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులకు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని, గడువు ముగిసిన వారు తక్షణమే రెన్యువల్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..

"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని, నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలతో పాటు దుకాణాలు సీజ్ చేసే చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. వ్యాపార సంస్థల నుంచి వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేర్వేరుగా నిల్వ చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేకపోతే ఎస్.డబ్ల్యూ.ఎం -2019 చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జవాన్లు విష్ణువర్ధన్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల వేతనాల పెంపు..శివాజీ బీడీ సెంటర్ లో కార్మికుల సంబరాలు..

## యూనియన్ నాయకులకు స్వీట్స్ తినిపిస్తున్న కార్మికులు



సంతోషంలో స్వీట్లు పంచుకుంటున్న యూనియన్ నాయకులు

నిర్మల్ జిల్లా మే 9 అమృత్ తెలంగాణ బీడీ కార్మికుల వేతనాల పెంపుపై శనివారం ముధోల్ శివాజీ బీడీ కంపెనీలో హర్షం వ్యక్తం చేస్తూ కార్మికులు యూనియన్ నాయకులకు స్విట్లు పంచుకుంటూ సంబరాలు చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న లక్షల మంది బీడీలు చుట్టే కార్మికులు, బీడీ ప్యాకర్లు, బట్టీవాలా, చెన్నివాలా, బీడీ చాటర్స్, ట్రై పిల్లర్, క్లర్క్ మొదలగు కేటగిరీలకు చెందిన బీడీ కార్మికుల వేతన ఒప్పందం కోసం బీడీ కార్మిక సంఘాలకు బీడీ యాజమాన్య సంఘంతో జరిగిన చర్చల్లో బీడీ ప్యాకర్లకు నెలకు 4500 రూ, నెలసరి ఉద్యోగులకు 2200 రూ మరియు బీడీలు చుట్టే కార్మికులకు వెయ్యి బీడీలకు 6.00 రూ చొప్పున కూలి రేట్ల పెంపుకు అగ్రిమెంట్ కుదిరింది. ఈ నెల నుండి అమల్లో ఉంటుంది అని ఆమె చెప్పడం జరిగింది. బీడీ కార్మికుల ఐక్యత, పోరాటం వల్లనే కూలీరేట్లు పెరిగాయనీ, బీడీ కార్మికుల కనీస వేతన G O అమలుకై, కొట్ప చట్టం, లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రవి, భోజన్న, నవీన్, నర్సప్ప, నాగమణి, లక్ష్మన్, గంగాధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 9 ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు గాను 4,13,500-/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గోదుర్ గ్రామంలో పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్.కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు .

వీరితో పాటు గోధురా గ్రామ సర్పంచ్ బండి రాజేష్. ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాంసి మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జొన్నలు కొనుగోలు చేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్ డిసిసిబి చైర్మన్ భోజ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ తంసి న్యూస్ తాంసి:తాంసి మార్కెట్ యార్డులో తెల్ల జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట కొనుగోళ్లు సజావుగా సాగెందుకు ఎప్పటికప్పుడు మంత్రులు, అధికారులతో చర్చలుజరుపుతున్నానని తెలిపారు .ప్రభుత్వం ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తుందని, 15 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులతో మాట్లాడడంజరిగిందని తెలిపారు. అలాగే రేషన్ దుకాణాల్లో జొన్నలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించటం జరిగిందని, అదే జరిగితే జిల్లాలో జొన్న పండించే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం జొన్నలను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఒక రైతు బిడ్డగా తాను చైర్మన్ బాధ్యతలు తీసుకున్న తరువాత మార్కెట్ కు ధాన్యం తెచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల సమస్యలు తీర్చటానికి తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్ పటేల్, మెంబర్ ధనుంజయ్, నాయకులు శ్రీధర్ రెడ్డి,సర్పంచులు సామ సంతోష్ రెడ్డి, గంగాధర్, భీమ్ రావు, లింగ రెడ్డి, బాపు రెడ్డి, రవి, చిన్న రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాళ్లబండి వారి వివాహ వేడుకలో పాల్గొని సాయి వర్ధన్ -- మాన్విక దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జోగు వారి వివాహ వేడుకలో హరీష్ -- వేదికలను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

అలాగే గాడిచెర్ల వారి పెళ్లి వేడుకలో పాల్గొని సాయి ప్రియ -- సాయి కృష్ణలను ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖర్ అలీం ఇమ్రాన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నీ కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్ అడ్డి భోజరెడ్డి ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,

ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ దిగంబర్ పాటిల్ నూ కలిసి శాలువాలతో సన్మానించారు మీ సాహకారంతో రైతులందరి సలహాలు సూచనల మేరకు .మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీకి స్వాగతం పలికేతందుకు తరలిరండి బహిరంగ సభను విజయవంతం చేద్దాం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ మే 09: బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ రేపు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తెలంగాణకు రానున్నారు 10 లక్షల కోట్ల అభివృద్ధి పనులకై శంకుస్థాపన చేసి పేరెట్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని పెద్ద ఎత్తున స్వాగతం పలికేతందుకు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు కార్యకర్తలు మోడీ అభిమానులు తరలి రావాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ పిలుపునిచ్చారు అభివృద్ధికి కొత్త దిశ చూపుతూ తెలంగాణకు కొండంత భరోసా ఇవ్వడానికి బెంగాల్లో దేశద్రోహులను తరిమి కొట్టి దేశ భక్తుల గెలుపుతో వందేమాతరం నినాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పి మొట్టమొదటిసారిగా తెలంగాణ గడ్డమీద అడుగుపెడుతున్నటువంటి శ్రీ ప్రధాని మోడీకి స్వాగతం తో పాటు బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, సీనియర్ నాయకులు మిట్టపెల్లి కృష్ణమూర్తి మరియు కలికోట శ్రీకాంత్ పాసికంటి శ్రీనివాస్ బత్తుల జగదీష్ సంభాజీ వివేక్, కోట నరేష్ మైనారిటీ నాయకులు ఫిరోజ్ అహ్మద్ సంకు ప్రసాద్ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 9, 2026: జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఐ కె పి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత, తేమ శాతం, రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65 శాతం మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని, జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చుని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో 11 మెట్రిక్ టన్నుల నుండి 12 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములు పూర్తిగా నిండిన అనంతరం అవసరం మేరకు నూతనహాహాగోదాములు గుర్తించి నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలోహాహాదాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లారీలు, హమాలీల లభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖ పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చడం కోసం పాత రింగులు రిపేరు చేయించిన మొగిలిపేట సర్పంచ్: గోల్కొండ కళారమేష్ : కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ నడి మధ్యలో పీరీల మసీద్ వద్ద



గత 15 సంవత్సరాల క్రింద మరుగున పడ్డ చేతి పంపు (బోరింగు) ఈరోజు రిపేర్ చేయించి నీరు పోయించడం జరిగింది దీనితో ఈ వార్డులో నీటి సమస్య తగ్గించినందుకు వార్డు ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.మన ఊరి గోదావరి నది తీరాన మొక్కులు చెల్లించుకునే భక్తుల సౌకర్యార్థం చాలా రోజుల క్రితం చెడిపోయిన చేతి పంపు (బోరింగు) శనివారం రిపేర్ చేయించడం జరిగింది భక్తులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు

## రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రాజపుత్రుడు మహారాణా ప్రతాప్ సింగ్ : నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి





రానా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా మే 9 అమృత్ తెలంగాణ మహారాణా ప్రతాప్ స్వాతంత్ర్యం, పరాక్రమానికి ప్రతీకగా భారతదేశ చరిత్రలో, ముఖ్యంగా రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన శ్రీ మహా రాణా ప్రతాప్ సింగ్ గారి జయంతి వేడుకల్లో అయన పాల్గొన్నారు. శ్రీ మహా రాణా ప్రతాప్ సింగ్ గారి చిత్రపటానికి పాలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ తన చివరి శ్వాస వరకు నిరంతరం, ధైర్యంగా పోరాడి , శక్తివంతమైన మొఘులులకు లొంగిపోవడానికి పదేపదే నిరాకరించిన వీరుడన్నారు . ఆయన రాజపుత్రుల శౌర్యానికి మరియు పట్టుదలకు ప్రతీకగా నిలిచారు. ఆయన చూపిన ధైర్యసాహసాలకు మరియు చేసిన త్యాగాలకు గాను రాజస్థాన్‌లో ఒక వీరుడిగా కూడా గౌరవించబడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు కత్తి నరేందర్ నాందెడపు చిన్ను, గోపు గోపి తదితరులు పాల్గొన్నారు..

## సమత ఫౌండేషన్ సభ్యుడికి ఆర్థిక సహాయం



ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయంగా 16000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన సంత ఫౌండేషన్ చైర్మన్ సమతా సుదర్శన్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 9 అమృత్ తెలంగాణ సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్, సమత ఫౌండేషన్ సభ్యుడైన షేక్ సాజిద్, ఇంటికి వెళ్లి అతని పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది అతని ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉండడం చూసి సమత ఫౌండేషన్ చైర్మన్ చెలించి వెంటనే అక్కడ ఉన్న మైనారిటీ సోదరుల సమక్షంలో షేక్ షాజీత్ కు 16,000 ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. సుమత ఫౌండేషన్ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా ఫౌండేషన్ లో షేక్ సాజిద్ సభ్యుడు కావడం మా ఫౌండేషన్ కు గర్వకారణమని నాతోపాటు ఫౌండేషన్ తరపున చాలా కార్యక్రమాలలో రాత్రి అనక పగలనకా చాల కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వారు చేసిన సేవలు మరువలేనివని నాకు మంచి మిత్రుడు అని కొనియాడడం జరిగింది ఈ సందర్భంగా మా సభ్యుడికి ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని ఫౌండేషన్ తరపున ఇలాగే ముందు ముందు చాలా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు ఇంటిని పూర్తి చేసుకోవాలని వారికి ఇదే సహాయం కాకుండా ముందు ముందు వారికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఈవో అనిల్ కుమార్, ఆర్గనైజర్ సాహెబ్ రావ్,సభ్యులు ముత్యం, రైస్ కాన్, బాబర్ ఖాన్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



రిబ్బన్ కట్ చేస్తున్న ఆడే గజేందర్



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సన్మానం చేస్తున్న ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో స్థానిక సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారులు సీతల విజయ సుమన్ గారి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహాల్లో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భీమేష్, మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, సీనియర్ నాయకులు చిలుకూరి భూమన్న,గవ్వల దేవేందర్, డీసీసీ కార్యదర్శి కిషన్,బొజ్జ సాయన్న ,సురేష్,మారుతి,తాండ్ర వెంకటరమణ, ముకుంద్ రావు, బత్తు రవి, రాఘవ రెడ్డి, బెక్కం నర్సింలు, పద్మనాభన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, సయ్యద్ సల్మాన్, శరత్,కిషోర్,సన్నీ,విష్ణు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణీత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉ ఒడేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ వీసి లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతులకు( సామేలు -యాదమ్మ) శుభాకాంక్షలు


తుంగతుర్తి : ప్రజా సేవలో బిజీగా ఉన్నా,ఆదర్శవంతమైన వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తున్న,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు-యాదమ్మలకు,వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు.శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. భార్యాభర్తల అపురూప బంధానికి,ఆదర్శ దాంపత్యానికి నిలువెత్తు రూపం నాడు ఆ సీతారామచంద్రులు.. నేడు ఈ సామేలు-యాదమ్మలని అన్నారు.భవిష్యత్ లో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఉన్నత పదవులు సాధించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం పరిశీలకుడిగా నియామకమైన మందుల సూర్యకిరణ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు కొండ పరుశురాం,ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కెల్విన్ క్లెయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్




ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

## ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!



'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com